## ఘనంగా వంటేరు ప్రతాపరెడ్డి
# జన్మదిన వేడుకలు






# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 14 జూన్ 2026 పేజీలు : 10




## హరిహరాద్వైతం
# అయ్యప్ప తత్వం..



నేటి నుంచి శ్రీ అయ్యప్ప దేవాలయ రజతోత్సవ వార్షికోత్సవం

వారంరోజుల పాటు వేడుకలు.. భక్తుల కల్పతరువుగా...

కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా... మెదక్ అయ్యప్ప స్వామి

ఆలయం విరాజిల్లుతోంది.





## గోపులారంలలో నేలకొరిగిన
# విద్యుత్ స్తంభాలు

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన జొన్నలు.. రైతులకు భారీ నష్టం..

గ్రామాల్లో కూలిన విద్యుత్ స్తంభాలుచెట్లు

చీకట్లో గ్రామాలు. రోడ్లపై వరద నీరు.. రాకపోకలకు తీవ్ర అంతరాయం.



# బూచి నెల్లి పాఠశాలలో కొనసాగుతున్న బడిబాట





**జహీరాబాద్, జూన్ 13(ప్రజా జ్యోతి న్యూస్)** మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూచి నెల్లిలో మండల విద్యాధికారి మాణయ్య గ్రామ సర్పంచ్ సునీత శ్రీనివాస్ గ్రామ సెక్రెటరీ అంబికా మరియు ఉపాధ్యా యులతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమము కొనసాగింది. బడిబాట కార్యక్రమములో భాగంగా గ్రామంలోని రైతు కూలీలు ఉపాధి హామీ పథకం మహిళలు డ్వాక్రా మహిళలతో క్షేత్రస్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి మండల విద్యాధికారి మాణయ్య మాట్లాడుతూ పాఠశాల నిర్వాహణలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత కీలకమో అంతే బాధ్యత మహిళా సంఘాలది కూడా అని అన్నారు అందుకే రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళా సంఘాల అభ్యర్థులకే పాఠశాల చైర్పర్సన్ పదవి ఇచ్చారు అని గుర్తు చేశారు. మహిళా చైర్ పర్సన్ ల ఆధ్వర్యంలోనే మన పాఠశా లలు కొనసాగుతున్నాయి అన్నారు. మీ పిల్లలను మన ఊరు మన బడిలో చేర్పించి మన ఊరి బడి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సర్కారు బడిలోనే నైపుణ్యం గల ఉపాధ్యా యులు నైతిక విలువలతో కూడిన విద్యను మన విద్యార్థులకు బోధిస్తున్నారని అన్నారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థు లకు తరగతుల వారిగా గ్రూపులుగా విద్యార్థు లను విభజించి ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి ఆ గ్రూప్ బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. విద్యార్థుల పట్ల చదువులో ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లనే 2026 సంవత్సరానికి 10వ తరగతిలో డి.సహస్ర 540 సి.సమంతా 529 హెప్సిబా 525 ఏ.వీణ కుమారి 515 ఎం .అమూల్య 511 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్లుగా మన విద్యార్థులు నిలిచారన్నారు. తదుపరి గ్రామ సర్పంచ్ సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ... గతంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థుల – తల్లి దండ్రులలో భిన్నాభిప్రాయాలు ఉండేవి అని, అవి కేవలం వారిలో ఉన్న అపోహ మాత్రమే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎక్కువ శాతం విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో, ఉద్యోగాలలో ఉన్నారన్నారని, నేను కూడా మన ఊరు పాఠశాలలో చదువుకొని గ్రామ సర్పంచుగా కొనసాగుతున్నాను అని చిరునవ్వుతో అన్నారు. మన పిల్లలను మన ఊరి బడిలో చేర్పించి పిల్లల భవిష్యత్తుకై బంగారు బాట వేస్తాము అని, వారితో సర్కారు బడి ముద్దు–ప్రైవేటు బడి వద్దు అనే నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాణయ్య గ్రామ సర్పంచ్ సున్నిత శ్రీనివాస్ గ్రామ సెక్రటరీ, అంబికా ఫీల్డ్ అసిస్టెంట్, హేమలత మరియు పాఠశాల ఉపాధ్యాయులు లాలయ్య ఎం గోపాల్ మై బల్లి ఏ సురేష్ బాబు ఎన్ నర్సింలు సంజీవ్ కుమార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంఘటితంగా ఉద్యమిద్దాం

## బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ డిపిఆర్ జహీరాబాద్ నుండి వికారాబాద్ మార్చడం పై అఖిల పక్ష నేతల ఆగ్రహం







**జహీరాబాద్, జూన్ 13(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ నుండి వికారాబాద్ మార్చడం పై అఖిల పక్ష నేతల ఆగ్రహం ఇట్టి విషయం పై పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ, ఎం.ఐ.ఎం, సీపీఐ సిపిఎం, ఎంజేపీ, టి.ఆర్.పి అఖిలపక్ష నాయకులు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, వ్యాపార సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, వివిధ పార్టీ నాయ కులు, ముఖ్యులు మాట్లాడుతూ... బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ డిపిఆర్, జహీరాబాద్ నుండి వికారాబాద్ మార్చడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని, తిరిగి జహీరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ ను వెంటనే మంజూరు చేసే వరకు ఉద్యమిస్తాం అని భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తాం అని తెలిపారు. అనంతరం సెంట్రల్ రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్వినీ వైష్ణవ్ కి సంతకాలు సేకరించిన లేఖను జహీరాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ కి అందజేశారు.

## ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్.. లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన చైర్మన్ కృష్ణారెడ్డి



**అందోలు, జూన్ 13 (ప్రజాజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులు, అనారో గ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) పథకం ఎంతో ఉపయోగపడుతోందని అందోల్–జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి అన్నారు. జోగిపేటలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. అనారోగ్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం అనేక కుటుంబాలకు ఊరటనిస్తోందని అన్నారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్, 18వ వార్డు కౌన్సిలర్ శశిరేఖ అనిల్‌కుమార్, 14వ వార్డు కౌన్సిలర్ ఊర్మిళా దుర్గేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దత్తగిరిలో వైభవంగా శని త్రయోదశి పూజలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జహీరాబాద్ ఆర్డీవో

కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించిన ఆర్డీవో



**జహీరాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో ఉన్న శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి దేవాలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఆర్డీవో దేవుజా కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి శ్రీ శనీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలోని జ్యోతిర్లింగాలు, పంచవృక్షాలు, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆర్డీవోకు ఆశ్రమ పీఠాధిపతి శ్రీ అవధూతగిరి మహారాజ్ పూలమాలలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. శని త్రయోదశి సందర్భంగా ఆశ్రమంలో భక్తుల రద్దీ నెలకొంది.

# కల్హేర్: బీబీపేటలో ఆర్థిక అక్షరాస్యత ఫైనాన్షియల్ ఇంక్లూషన్ క్యాంపు విజయవంతం. సమన్వయకర్త విజయ్




**కల్హే ర్. 13.ప్రజా జ్యోతి** కల్హేర్ మండలం బీబీపేట గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పై ఫైనాన్షియల్ ఇంక్లూషన్ క్యాంపు నిర్వహించారు. గ్రామస్థులకు బ్యాంకు సేవలు, పోషకార్యక్రమాలు మరియు కేంద్ర ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పథకాల గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. క్యాంపు సమన్వయకర్త విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పకుండా బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని.. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలు---ప్రధానంగా పీఎం జెజెబీవై (పీఎంజేజేబుక్), పీఎంఎస్బీవై) మరియు ఆప్యి (అపీ) ద్వారా చేపట్టే భద్రత పథకాల ఫలను గ్రామస్థులకు వివరించారు. ఈ పథకాలు వైద్యం, ఆర్థిక రక్షణ మరియు వృద్ధాప్య హెట్టో ఆదాయంపై కట్టుబడి ఉండే ప్రత్యక్ష ప్రయోజనాలను కలిగిస్తాయని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మండల అసోసియేట్ భూమేష్, ఐకేపీ సీసీ బేబీ మరియు గ్రామ మహిళలు భాగస్వామ్య మయ్యారు. విచారణలు, ఖాతా ప్రారంభానికి అవసరమైన డాక్యుమెంటేషన్ సూచనలు మరియు పథకాల కోసం రిజిస్ట్రేషన్ సౌకర్యాలు క్యాంపులో ప్రవేశపెట్టారు. పాల్గొన్న వారిలో అనేక మంది మొట్టమొదటిసారి బ్యాంకు ఖాతా తెరిచారని, ప్రభుత్వ పథకాల గురించి క్లియర్ సమాచారం అంది నందున ఉత్సాహంగా ఉన్నారు. క్యాంపు ద్వారా ఆర్థిక సేవలకు సులభమైన ప్రాప్యత, నిరుపేదలు మరియు సురక్షిత ఆర్థిక భవిష్యత్తు కోసం ముఖ్యమైన దశగా భావిస్తున్నారు. స్థానిక అధికారులు ఇలాంటి శిక్షణా మరియు అవగాహన కార్యక్రమాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని తెలిపారు.

# గోపులారంలో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు





**కొనుగోలు కేంద్రాల్లో తడిసిన జొన్నలు.. రైతులకు భారీ నష్టం..**
**గ్రామాల్లో కూలిన విద్యుత్ స్తంభాలుచెట్లు**
**చీకట్లో గ్రామాలు. రోడ్లపై వరద నీరు.. రాకపోకలకు తీవ్ర అంతరాయం.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలో కురిసిన భారీ వర్షం జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. చెర్ల గోపులారం గ్రామ రహదారి పక్కన ఉన్న భారీ చెట్లు నేలకొరిగి రెండు విద్యుత్ స్తంభాలు వైర్లతో సహా కూలిపోయాయి. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండలంలోని ప్రధాన రహదారులు, గ్రామీణ రహదారులపై చెట్లు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.భారీ వర్షం కొనుగోలు కేంద్రాల్లో జొన్నలు విక్రయానికి తీసుకొచ్చిన రైతులకు శాపంగా మారింది. ట్రాక్టర్లలో లోడింగ్ చేసి తీసుకొచ్చిన జొన్నలు వర్షంలో తడవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ వర్షం మరింత నష్టాన్ని మిగిల్చిందని వారు వాపోతున్నారు. మరోవైపు వాగులు, కాలువలు ఉప్పొంగి ప్రవహిస్తుండగా, పలు ప్రాంతాల్లో నీరు రహదారులపైకి చేరింది. కాలువలు, కుంటల మరమ్మత్తులపై సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. “ఒకే వర్షానికి ఈ పరిస్థితి అయితే.. రానున్న రోజుల్లో మరింత భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో?” అనే ఆందోళన ప్రజలు, రైతుల్లో వ్యక్తమవుతోంది. చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి సాధారణ జీవనం స్తంభించింది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, పంచాయతీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టి, దెబ్బతిన్న ప్రాంతాల్లో తక్షణ పునరుద్ధరణ పనులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## వర్షాకాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**తాసిల్దార్ అశోక్**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** వర్షాకాలం మొదలు కావడంతో గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురువడంతో వర్షాకాలం నేపథ్యంలో మండల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ అశోక్ శనివారం ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ముఖ్యంగా రైతులు పంట పొలాల్లో విద్యుత్తు స్తంభాలు. వైర్లతో జాగ్రత్తలు వహించి అప్రమ త్తంగా ఉండాలని అన్నారు. వర్షాలు కురుస్తున్న వేళ ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణం తగ్గించుకొని అత్యవసర సమ యంలో అవసరమైతేనే బయటకు వెళ్లాలని తెలిపారు.

## కల్హేర్ మండలంలో జొన్నల కొనుగోలు తేదీ పొడిగింపు వ్యవసాయదారులకు సదావకాశాం తహసీల్దార్ కే. శివ శ్రీనివాస్



**కల్హే ర్. 13.జూన్. ప్రజా జ్యోతి** మండలంలోని వెబ్సైట్ సోదరులకు తెలియజేయునది ఏమనగా కల్హేర్ మండలంలోని వ్యవసాయదారుల కు మండలంలోని బాచేపల్లి, బిబిపేట్ మరియు కల్హేర్ ప్రాథమిక వ్యవ సాయ కేంద్రాల ద్వారా జొన్నల కొ నుగోలు కార్య క్ర మం కొనసాగు తోంది. మొదట నిర్ణయించబడిన చివరి తేదీ 16.06.2026 కాగా, కొనుగోళ్లు ఆ తేదీకి పూర్తికాలేదు. ఈ నేపథ్యంలో, సబ్ కలెక్టరు మరియు సబ్-డివిజన్ల్ మేజిస్ట్రేట్ ఆదేశాల సమ్మతితో జొన్నల కొనుగోలు తేదీని పొడిగింపచేసినట్లు తెలియజేస్తున్నాం. కారణంగా వ్యవసాయదారులు ఆందోళన చెందకనవసరం లేదు--- అమ్మకానికి తగినంత సమయం కల్పిస్తూ కొనుగోలు చర్యలు కొనసాగును.. జిల్లా అధికారులు కల్పించిన వ్యక్తి సదా అవకా శాన్ని రైతులే సద్వినియోగం చేసుకొని తమ పంటలను వెంటనే అమ్ముకోవాలని మరియు వర్షాలతో కాపాడుకో తహసిల్దార్ కోరారు కావలసిన వివరాల కొరకు సంప్రదిం చవలసినది: తాసిల్దార్, కల్హేర్ మండలం ఎగ్జిక్యూటివ్ మెజి స్ట్రేట్, కల్హేర్ మండలం.

## కల్హేర్: ప్రీ-ప్రైమరీ టీచర్ పోస్టులకు 37 మంది దరఖాస్తు; ఆయా పోస్టులకు 4 గురు.దరఖాస్తు సమర్పించారు

బి సురేష్ మండల విద్యాధికారి.కల్హ ర్



కల్హ ర్. 13.జూన్. ప్రజా జ్యోతి కల్హ ర్ మండల విద్యాధికారి. బీ.సురేష్ తెలియజేసిన వివరణ ప్రకారం, కల్హేర్, మార్డి, కృష్ణాపూర్ ప్రాథమిక పాఠశా లల్లో నూతనంగా మంజూరైన ప్రీ-ప్రైమరీ స్కూళ్లలో టీచర్ మరియు ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తుల గడువు శనివారంతో ముగిసింది. ప్రధాన వివరాలు: మూడు పాఠశాలల ప్రీ-ప్రైమరీ టీచర్ పోస్టుల కోసం మొత్తం 37 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఆయా (అసిస్టెంట్/సహాయక) పోస్టులకు 4 మంది మాత్రమే దరఖాస్తు చేశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రక్రియ/తరవాతి దశలు: దరఖాస్తుల స్క్రీనింగ్, శైక్షణపత్రాల పరిశీలన, అంత ర్వ్యూఖ్యలు వంటి తదుపరి చర్యలు త్వరలోనే నిర్వహిం చబడతాయని సమాచారానికి మేరకు మండల కార్యాలయం పేర్కొంది. నియామక ప్రక్రియకు సంబంధించిన సమయ సూచులు సంబంధిత పత్రాలలో విడుదల చేయబడతాయి. పాఠ శాలలు: కల్హేర్, మార్డి, కృష్ణాపూర్ టీచర్ దరఖాస్తులు: 37 ఆయా పోస్టులు: 4 గడువు ముగింపు: శనివారం. తదుపరి దశ: స్క్రీనింగ్, ఇంటర్వ్యూ (తేదీలు రాబోయే నోటీసులో) త్వరలో ప్రకటించగలమని తెలిపారు.

## జీవితబీమా తోనే కుటుంబానికి భరోసా --- బీమా చేసుకోండి, ధీమాగా ఉండండి.!

శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్
అసిస్టెంట్ డెవలప్మెంట్ మేజర్. బి. అశోక్.



కల్హ ర్. 13.జూన్ జ్యోతి కల్హేర్: శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, నారాయణఖేడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కల్హేర్ మండలంలోని మార్డి, బిబిపేట్, పత్తేపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు జీవిత బీమా అవగాహన కార్యక్రమం జరిగింది. అందులో అసిస్టెంట్ బ్రాంచ్ డెవలప్మెంట్ మేనేజర్ బైండ్ల అశోక్ మాట్లాడుతూ, భీమా తీసుకోవడం ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తుందని, ముఖ్యంగా అపత్కాల సమయంలో భీమా అత్యంత అవసరమైన సహాయంగా మారుతుందని వివరించారు. ఉపాధి హామీ కూలీల కోసం భీమా ఉద్దేశ్యం గురించి స్పష్టంగా వెల్లడిస్తూ, ప్రతి ఒక్కరూ బీమా తీసుకుని తమ కుటుంబాన్ని రక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డివో ప్రకాశ్, సేల్స్ ఆఫీసర్లు భూమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు పాల్గొన్నారు.

# మీ రక్తం మరొకరికి జీవం...

**-మీ రక్తదానం మరొకరికి కొత్త జన్మ**

**-రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి..!**

**-జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం**







**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 13:** ప్రపంచంలో ప్రతిరోజూ లక్షలాది మంది రోగులకు రక్తం అవసరమవుతోంది. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవ సమయంలో తలెత్తే సమస్యలు, క్యాన్సర్ చికిత్సలు, థలసేమియా, సికిల్ సెల్ అనీమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం జీవనాధారంగా మారుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో స్వచ్ఛంద రక్తదాతలు అందించే రక్తమే ఎన్నో ప్రాణాలను కాపాడుతోంది. ఈ నేపథ్యంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ప్రతి సంవత్సరం జూన్ 14న లిలిప్రపంచ రక్తదాతల దినోత్సవంను నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవాన్ని 2004లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ) ప్రారంభించింది. రక్తంలోని ఏ, బీ, ఓ రక్తగ్రూపుల వ్యవస్థను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత కర్ల కార్ల్ లాండ్‌స్టైనర్ జన్మదినం జూన్ 14 కావడంతో ఆయన గౌరవార్థం ఈ తేదీని ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా ప్రకటించారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదు వైద్య శాస్త్రం ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ఇప్పటికీ కృత్రిమ ప్రత్యామ్నాయం అందుబాటులో లేదు. రక్తం కేవలం మనిషి నుంచి మాత్రమే పొందగలిగేది. అందుకే స్వచ్ఛంద రక్తదాతల పాత్ర అత్యంత కీలకంగా మారింది. ఒక యూనిట్ రక్తాన్ని విడదీసి ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్‌లెట్లు వంటి భాగాలుగా ఉపయోగించడం ద్వారా ముగ్గురు వరకు రోగులకు సహాయం చేయవచ్చు. అందువల్ల ఒక వ్యక్తి చేసే రక్తదానం మూడు కుటుంబాల్లో ఆనందాన్ని నింపగలదని వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశంలో రక్త కొరత భారతదేశంలో ప్రతి సంవత్సరం కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుండగా, అవసరానికి తగినంత రక్తం అందుబాటులో ఉండడం లేదు. ముఖ్యంగా అరుదైన రక్తగ్రూపులు కలిగిన రోగులు అత్యవసర సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర వైద్య పరిస్థితుల సమయంలో రక్త నిల్వలు తగ్గిపోవడం సాధారణ సమస్యగా మారింది. ఈ పరిస్థితిని అధిగమించడానికి యువత, విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉంది.

**రక్తదానం సురక్షితమే**

రక్తదానం చేయడం వల్ల శరీరానికి ఎలాంటి హాని కలగదనే విషయాన్ని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఆరోగ్యవంతమైన 18 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వ్యక్తులు నిర్దిష్ట ప్రమాణాలు పాటించి రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేసిన కొద్ది రోజులకే శరీరం తిరిగి కొత్త రక్తాన్ని తయారు చేసుకుంటుంది. అంతేకాకుండా రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్య పరీక్షలు కూడా జరుగుతా యి. దీం తో దాత తన ఆరో గ్య పరిస్థి తిని తెలు సు కునే అవ కాశం ఉంటుంది.

**అపోహలు వీడాలి**



రక్తదానం చేస్తే బలహీనత వస్తుం దని, ఆరోగ్యం దెబ్బతిం టుందని, రోగాలు వస్తాయని కొందరిలో ఇప్పటికీ అపోహలు ఉన్నాయి. అయితే ఇవన్నీ అవాస్తవాలని వైద్య నిపుణులు చెబు తున్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో, పరిశుభ్రమైన వాతా వరణంలో నిర్వహించే రక్తదాన శిబిరాల్లో రక్తదానం చేయడం పూర్తిగా సురక్షితమని వారు పేర్కొంటున్నారు.

**యువత ముందుకు రావాలి**

సామాజిక బాధ్యతగా యువత రక్తదానాన్ని స్వీకరించాల్సిన అవసరం ఉంది. కళాశాలలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచుతున్నాయి. ఒక వ్యక్తి చేసిన చిన్న సహాయం మరొకరి జీవితాన్ని కాపాడగలదనే భావనతో ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి.

**రక్తదానం -- మానవత్వానికి నిదర్శనం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు.**

డబ్బు, వస్తువులు దానం చేయడం కంటే రక్తదానం అత్యున్నతమైన సేవగా భావించాలి. ఎందుకంటే రక్తదానం నేరుగా ఒక మనిషి ప్రాణాన్ని కాపాడుతుంది. ప్రమాదంలో ఉన్నవారికి, తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్నవారికి, చిన్నారులకు, గర్భిణులకు రక్తం కొత్త జీవితాన్ని అందిస్తుంది. అందుకే రక్తదానాన్ని మహాదానంగా పేర్కొంటారు.

**51 సార్లు రక్తదానం**

సమాజ సేవలో భాగంగా ఇప్పటివరకు 51 సార్లు రక్తదానం చేసి డాక్టర్ డి. ఓం ప్రకాష్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఎక్కడైనా రక్తం అవసరమని సమాచారం అందిన వెంటనే స్పందించి, స్వయంగా అక్కడికి వెళ్లి నిస్వార్థంగా రక్తదానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారు. రక్తదానం ద్వారా అవసరమైన వారికి ప్రాణదానం చేయవచ్చని భావించి, సేవాభావంతో నిరంతరం ముం దుకు సాగుతున్నారు. ఆయన చేసిన సేవలను పలువురు ప్రజలు అభినందిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. నా జీవితం రక్తదానానికి అంకితం. ఒక యూనిట్ రక్తం ఒకరి ప్రాణాన్ని కాపాడగలదు. ఆరోగ్యంగా ఉన్న...

## క్రిష్ణాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలోని మహిళా కార్మికులకు
# యాప్లో ఫోటో క్యాప్చరింగ్ సమస్య కారణంగా హాజరు నమోదు పై ఆందోళన .!





ఏపీఎం గురుపాదం. కల్హే ర్.

**కష్టాలను మరిచి బతుకమ్మ ఆడిన మహిళ ఉపాధి కూలీలు.**

**కల్హేర్ (కృష్ణాపూర్), 13 జూన్ ---** ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా నారాయణాఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం క్రిష్ణాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలోని మహిళా కార్మికులకు యాప్లో ఫోటో క్యాప్చరింగ్ సమస్య కారణంగా హాజరు నమోదు సంభవించకపోవటంపై ఆందోళన తై ఉంది. గ్రామంలోని ఎవరికైతే ఉదయం 6 గంటల నుంచి పనులకు హాజరవుతున్న వారికి యాప్ ద్వారా ఫోటోలు నమోదు కాకపోవడంతో వారి ఉపాధి వేతనాలపై ప్రభావం ఉంటుందని కూలీలు పేర్కొన్నారు. వారు ఫోటో నమోదు లేకపోతే వేతనాలు కోల్పోవడం లేదా పనికి హాజరు నిర్దిష్టంగా నమోదు కావడం వలన నష్టానికి గురవే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారితో సంప్రదించినప్పుడు( ఏ.పి.ఓ. )గురుపాదం..తెలిపారు: యాప్ కొత్త వెర్షన్ కు అప్డేట్ అవుతోంది. సమస్యను త్వరగానే పరిష్కరించి, తప్పుదుల్లుగా హాజరు నమోదు కాకపోవడంతో కార్మికులకు కలిగే నష్టం అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక శనివారం క్రిష్ణాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిపారు. పని ముగిసిన తర్వాత వారు గ్రామ కేంద్రంలో ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు కనబరిచి ఉత్సాహంగా శోభాయమానంగా వేడుక నిర్వహించగా, గ్రామస్తులు కూడా భాగస్వామ్యంతో ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో బతుకమ్మ మరియు అలాయ్ కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొని గ్రామ జీవితం సందడిగా మారింది. ప్రాంతంలోని మహిళా కార్మికులు ఆధునిక టెక్నాలజీ కారణంగా ఉపాధిలో జరుగుతోన్న ఇబ్బందులపై త్వరగా పరిష్కారం కోరుతున్నట్లు పేర్కొంటున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల నుంచి యాప్ లోగిన్, ఫోటో క్యాప్చర్ సంబంధిత సాంకేతిక మద్దతు మరియు ఆపరేటింగ్ గైడ్లైన్‌లను త్వరగా అందజేయాలని . వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలుపడం జరిగింది.

# పీఆర్సీ నివేదిక విడుదల చేసి అమలు చేయాలి






**-పాఠశాలలను కుదించే ఆలోచనను విరమించుకోవాలి**

**-టీఎస్ యూటీఎఫ్ డిమాండ్**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 13:** జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు పీఆర్సీ నివేదిక విడుదల చేసి అమలు చేయాలి, పాఠశాలలను కుదించే ఆలోచనను విరమించుకోవాలి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞానమంజరి అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జేఏసీకి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జూన్ నెలాఖరులోగా పీఆర్సీ నివేదికను బహిర్గతం చేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నివేదిక విడుదలను వాయిదా వేయడం సమంజసం కాదని, దీనిని టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జూన్ నెలాఖరులోగా పీఆర్సీ అమలుపై స్పష్టత ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే రాష్ట్రంలోని పాఠశాలల సంఖ్యను 27 వేల నుంచి 4 వేల వరకు కుదించాలని ప్రభుత్వం ప్రయత్నించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం ఒక పాఠశాల ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎంఈఎస్-57ను అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను ఆగస్టులోగా ప్రకటించి, డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవో, డైట్ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ తదితర పర్యవేక్షక పోస్టులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి గుడి సాయిలు, ఉపాధ్యక్షులు ఎం. సువర్ణ, విజయ్ కాశీనాథ్, కోశాధికారి పి. శ్రీనివాసరావు, కార్యదర్శులు బి. అరుణశ్రీ, ఎం. అమరేశ్వరి, బి. యశప్ప, బి. సాయితేజ, ఎం. నరేష్, ఎ. జగన్మోహన్, ఆర్. సింహాచలం, సీహెచ్. విఠల్, కే. హరీసింగ్, ప్రశాంత్ కుమార్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# గతం కంటే మెరుగ్గా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**చివరి దశకు ధాన్యం కొను గోలు ప్రక్రియ**

**415 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో కొనుగోలు పూర్తి**

**90,669 రైతుల నుండి 4,01,033.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు 73,429 మంది రైతులకు 786.06**

**కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమ వర్షాల వల్ల**

**రైతులు నష్టపోకుండా చూడాలి అవసరమైన వాహనాలు, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాము జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజా జ్యోతి) జూన్ 13:** గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వ హించడం జరి గిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై శనివారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాల సమర్థ వంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు. 415 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి ముగించడం జరిగిందన్నారు.చివరి దశకు ధాన్యం కొను గోలు ప్రక్రియ చేరుకుందని 90,669 రైతుల నుండి 4,01,033.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి73,429 మంది రైతులకు 786.06 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమ చేయడం జరిగింది అన్నారు రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మిల్లుల వద్ద త్వర గా దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రతి ధాన్య పు గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

# గ్రామస్తులు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మనియర్ పల్లి గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్**



**జహీరాబాద్, జూన్ 13(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కోహీర్ మండల్ గలా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కర్శకులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున సద్వినియోగం చేసి గ్రామ అభివృద్ధికి పాటు పడాలని మనియర్ పల్లి గ్రామ సర్పంచ్ బ్యాగారి రాజ్ కుమార్ కోరారు. నేడు మధ్యాహ్నం గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోట గ్రామ సర్పంచ్ బృందం నేరుగా వెళ్లి పథకంపై అవగాహనా కల్పించి ఎంత ఎక్కువ సంఖ్యలో హాజరు ఉంటే అంత అదికా నిధులు మంజూరు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణుల సందడిలో వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 13:** గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదినాన్ని తూప్రాన్ పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు చెలిమెల రఘుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతాప్ రెడ్డి ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్న దాన కార్యక్రమం చేపట్టి సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల అండదండలు తనకు ఎల్లప్పుడూ బలాన్నిస్తాయని, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి, మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్లు చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్, బొడ్డు రాధా శ్రీనివాస్, ఐలేష్ యాదవ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ, సర్పంచులు ఆంజనేయులు గౌడ్, హరీష్ గౌడ్, శ్రీనివాస్, భాస్కర్, నాయకులు కిష్టారెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, చక్రవర్తి, గొర్రె వెంకట్ రెడ్డి, ఉమా శంకర్, పోతరాజు ధనరాజ్, అనిల్, ముజీబ్, చంద్రారెడ్డి, మన్నె శ్రీనివాస్, విజయ్, సామల అశోక్, ఉపేందర్, రమేష్, పన్నీర్ రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శని దోష నివారణకు విశేష పూజలు.. భక్తులతో కిటకిటలాడిన ఆలయం



శని త్రయోదశి వేళ తూప్రాన్ శనిశ్వరాలయంలో భక్తుల రద్దీ




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 13:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని పెద్దచెరువు కట్టపై ఉన్న శ్రీ విరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని శనిశ్వరాలయంలో శని త్రయోదశి సందర్భంగా శనివారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొని శనిదేవుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, ప్రధాన అర్చకులు సలక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక శని పూజలు, తిలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, శనివారంతో త్రయోదశి తిథి కలిసిన రోజును శని త్రయోదశి లేదా శనైశ్చర త్రయోదశిగా పరిగణిస్తారని వివరించారు. శనివారం శనిదేవునికి, త్రయోదశి తిథి పరమశివునికి అత్యంత ప్రీతికరమైనదని, ఈ రెండు ఒకే రోజున రావడం విశేష శుభప్రదమని తెలిపారు. జాతకంలో శని ప్రభావాలు, ఎలినాటి శని, అర్ధాష్టమ శని వంటి దోషాలతో బాధపడేవారు ఈ రోజు భక్తిశ్రద్ధలతో శనిదేవుని ఆరాధిస్తే శుభఫలితాలు కలుగుతాయని పేర్కొన్నారు. నువ్వుల నూనెతో తిలాభిషేకం చేయడం, నల్ల నువ్వులు, నల్ల వస్త్రాలు, ఇనుము, నువ్వుల నూనె వంటి వస్తువులను అవసరమైన వారికి దానం చేయడం శ్రేయస్కరమని సూచించారు. త్రయోదశి శివారాధనకు కూడా విశేషమైన రోజు కావడంతో శివాలయ దర్శనం చేసుకోవడం మంచిదన్నారు. ఉదయం వివిధ సమయాల్లో గ్రూపుల వారీగా అభిషేకాలు నిర్వహించగా, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మాజీ ఇస్లాంపూర్ సర్పంచ్ నరేందర్ రెడ్డి, వెంకటరత్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకటరాం రెడ్డి, కౌన్సిలర్లు నాగేష్, భ్రమయ్య, రవి, విజయ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాగ్రత్త: ప్రకృతి వైపరీత్యాల సమయంలో విద్యుత్ ప్రమాదాలు

## ప్రజలకి ముఖ్య సూచన

లైన్ ఆఫీసర్. మజీద్ కల్హే ర్.




**కల్హే ర్. 13.జూన్.** ప్రజా జ్యోతి ప్రకృతి వైపరీత్యాలు, భారీ గాలివానలు,. వరదలు.వర్షాలు లేదా వైపరీత్యాల సమయంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. తెగిపోయిన విద్యుత్ వైర్లు, కూలిపోయిన విద్యుత్ స్తంభాలు లేదా ఇతర విద్యుత్ సంబంధిత ప్రమాదకర పరిస్థితులు కనిపించిన వెంటనే 1912కి సమాచారం ఇవ్వండి. సమీప టీజీఎస్పీడీసీఎల్ అధికారులకు కూడా తక్షణంగా తెలియజేయండి. ప్రజలు స్వయంగా విద్యుత్ వైర్లు, స్టేషనరీ పరికరాలు లేదా మర ఏవైనా విద్యుత్ పరికరాలను తాకటం, తొలగించడం లేదా మరమ్మత్తులు చేయడం మానండి. ఇలాంటి ప్రయత్నాలు ప్రాణానికి ముప్పు కలిగించవచ్చు. విద్యుత్ అత్యవసర సహాయం కోసం ఫోన్: 1912 (సర్వసమయపు సేవ) టీజీఎస్పీడీసీఎల్ --- మీ సేవలో విద్యుత్ శాఖ కల్హే ర్.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

**కరీంనగర్ :** మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి

**యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తి కావాలి:**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ :** పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవనం పరిశీలన. కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ

## చుక్కలు చూపించిన బైకర్
## ఆర్టీసీ డ్రైవర్ తగ్గని పరిస్థితి

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి, ఓ సామాన్య బైకర్ సాహసానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ రాంగ్ రూట్‌లో బస్సును నడిపిన డ్రైవర్‌కు ఆ బైకర్ అడ్డుగా నిలిచి, చివరికి బస్సును వెనక్కి తిప్పేలా చేసి హీరోగా నిలిచాడు.వివరాల్లోకి వెళితే.. నగరంలోని రద్దీ ప్రాంతంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ ట్రాఫిక్‌కు ఎదురుగా, రాంగ్ రూట్‌లో వేగంగా బస్సును నడుపుకుంటూ వచ్చాడు. అదే సమయంలో అటుగా వస్తున్న ఓ యువకుడు ఇది గమనించి ఏమాత్రం భయపడలేదు. తన బైక్‌ను ఆ బస్సుకు సరిగ్గా ఎదురుగా ఆపేశాడు. బస్సు వేగానికి ఇతరులు పక్కకు తప్పుకున్నా, అతను మాత్రం వెనకడుగు వేయలేదు.దీంతో ఆగ్రహానికి గురైన డ్రైవర్ బస్సును కుడివైపునకు తిప్పి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. కానీ, ఆ బైకర్ కూడా పట్టువదలకుండా బస్సు వెళ్లే మార్గానికి మళ్లీ తన బైక్‌ను అడ్డంగా పెట్టాడు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బైకర్ చర్యను చూసి రోడ్డుపై ఉన్న ఇతర వాహనదారులు కూడా అతనికి మద్దతుగా నిలిచారు.చుట్టూ జనం చేరడం, బైకర్ ఏమాత్రం తగ్గకపోవడంతో ఆర్టీసీ డ్రైవర్‌కు పరిస్థితి అర్థమైంది. చేసేదేమీ లేక, బస్సును నెమ్మదిగా వెనక్కి తిప్పక తప్పలేదు. ఈ నడిరోడ్డు హైడ్రామాను అక్కడున్న వారు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు బైకర్ ధైర్యాన్ని మెచ్చుకుంటూ కామెంట్లు పెడుతున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఆర్టీసీ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## బంజారాహిల్స్‌లో దౌర్జన్యం..
## ట్రాఫిక్ పోలీసుపై చేయి చేసుకున్న అధికారులు!

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో విధి నిర్వహణలో ఉన్న ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై ఇద్దరు జీహెచ్‌ఎంసీ అధికారులు దాడికి పాల్పడటం తీవ్ర సంచలనం సృష్టించింది. నిబంధనలకు విరుద్ధంగా వెళుతున్న వాహనాన్ని అడ్డుకోవడంతో, వారు తనపై భౌతిక దాడికి దిగారని బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.జూన్ 11, గురువారం నాడు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లూసిడ్ బైలేన్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఇ. శ్రీశైలం విధులు నిర్వర్తిస్తున్నారు. ఆ రహదారిపై నాలుగు చక్రాల వాహనాల ప్రవేశం నిషిద్ధం. అయితే, ఆ సమయంలో అటుగా వచ్చిన ఒక గ్రీన్ కలర్ క్రెటా కారును శ్రీశైలం నిలిపివేశారు. దీంతో కారులో ఉన్న జీహెచ్‌ఎంసీ అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ సహాయకుడు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు.కారు డ్రైవర్ తనను దుర్భాషలాడటమే కాకుండా, ఉద్యోగం నుంచి తొలగిస్తానంటూ బెదిరింపులకు పాల్పడినట్లు శ్రీశైలం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించగా, తనపై చేయి చేసుకుని కాలితో తన్నారని ఆరోపించారు. అనంతరం వారు బారికేడ్లను తొలగించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటనను శ్రీశైలం తన మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించగా, సదరు వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిని అడ్డుకోవడం, దాడి చేయడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం మరియు బెదిరింపులకు పాల్పడటం వంటి అభియోగాలపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితులైన ఇద్దరు అధికారులను విచారణకు పిలిపించామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## ఈషా సింగ్‌కు  సత్కారం

**హైదరాబాద్ :** మ్యూనిచ్లో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ 2026లో మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్లో స్వర్ణపతకం గెలుపొంది ప్రపంచ రికార్డు సృష్టించిన ప్రపంచ ఛాంపియన్, షూటర్, అర్జున అవార్డీ ఈషా సింగ్ 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం బంజారాహిల్స్ లోని లీలా హోటల్లో జరిగింది.

# ఘనంగా వంటేరు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు...

- బీజేపీని కాంగ్రెస్ను త్వరలో బొంద పెడతాం ఒంటేరు ప్రతాపరెడ్డి వాక్యాలు
- కాంగ్రెస్ దొంగ హామీలతోనే ప్రజలను మోసం చేస్తుందన్నారు
- గెలిచేది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని వంటేరు ప్రతాప్ రెడ్డి వాక్యానించారు





**మనోహరాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి)** ఘనంగా గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కల్లాకల్ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వంటేరు ప్రతాపరెడ్డికి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఇమామ్ పూర్ శేఖర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కాంగ్రెస్ బిజెపిని ప్రజల బొంద పెడతారని వాక్యానించారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరు ఎవరికి భయపడొద్దు వచ్చే ప్రభుత్వం మనదే అని కార్యకర్తలకు మండల నాయకులకు సూచనలు చేశారు. నా జన్మదిన వేడుకలకు వచ్చిన మనోహరాబాద్ మండల్ బి ఆర్ ఎస్ కుటుంబం మనదే అని కేసిఆర్ కుటుంబంలో కలిసికట్టుగా పని చేద్దామని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగరెడ్డిపేట్ శ్రీనివాస్ గౌడ్, పంజా బిక్షపతి, ముప్పిరెడ్డిపల్లి నరాల రమేష్, లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# అక్రమార్కులకు అడ్డాగా మారిన సింగూర్ ప్రాజెక్ట్

**శంకుస్థాపనలకు పరిమితమైన ఎత్తిపోతల పథకాలు**

**సింగూరు జలాల సాధన కమిటీ అధ్యక్షుడు బ్రహ్మం**



**అల్లాదుర్గం జూన్ 13 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. సింగూరు పరివాహక ప్రాంతం లో గత కొంతకాలంగా అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో అక్రమ చేపల చెరువు నిర్మాణాల దందతో నెలకు లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారని సింగూరు జలాలు సాధన కమిటీ అధ్యక్షుడు బ్రహ్మం ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతంలో అక్రమ చేపల నిర్మాణాలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఇట్టి చెరువుల్లో సింగూర్ బ్యాక్ వాటర్ నింపి చేపల పెంపకం దందా జరుగుతున్న సంబంధిత మత్స్యశాఖ అధికారులు ఏమీ ఎరగనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. అక్రమ దందాను వెంటనే అరికట్టి సంబంధిత ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సింగూర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ను అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గల ప్రజలకు త్రాగు, సాగునీటిని రైతులకు . అందించాలని ఉద్దేశంతో సింగూర్ జలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటాలు చేశామని,. అనేక పోరాటాల ఫలితంగా సంగమేశ్వర, బసవే శ్వర ఎత్తిపోతల పథకాలు మం జూరు అయ్యి శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. కానీ ఈ ప్రభుత్వం ఇట్టి పనులను నిలిపివేసి పూర్తి నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎత్తిపోతుల పథకాల పనులు ప్రారంభించాలని కోరారు. ఈ ప్రాంత రైతుల బీడు భూములను సస్యశ్యామలం చేసేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మరోసారి సింగూరు జలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

# మామూళ్ల మత్తుల్లో తనిఖీ అధికారులు

**హెచ్ పి పంపులో కొలతల మోసం**

**పోతంశెట్టిపల్లి చౌరస్తాలో వెలుగు చూసిన వైనం**

**మోసపోతున్న వాహనదారులు.**





**కొల్చారం(ప్రజాజ్యోతి) జూన్ 13 :** మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హెచ్ పి పెట్రోల్ పంప్ ప్రజల నెత్తిన శఠగోపం పెడుతుంది. కొలతలలో మోసం కల్తీ పెట్రోల్ డీజిల్ అమ్మకాలతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. తనిఖీ చేయవలసిన అధికారులు మామూళ్లు తీసుకొని నామమాత్రపు తనిఖీల్లు చేస్తున్నారు. దింతో బంకు యజమానుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. శనివారం ఓ రైతు 1200 రూపాయల డీజిల్ కొనుగోలు చేయగా తక్కువ రావడంతో ఈ విషయము వెలుగులోనికి వచ్చింది. దీంతో బంకు సిబ్బంది కలుగ చేసుకుని తక్కువ వచ్చిన విషయమై వినియోగ దారునితో మాట్లాడి గొడవ సద్దుమణిగించారు. ఇది ఇలా ఉండగా ఎంతోమంది ఆదరాబాదరగా తమ వాహనాలలో పెట్రోల్, డీజిల్ గాని పోసుకొని వెళుతుంటారు. దీంతో వాహనదారులు మోసపోతుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి కొలతల్లో నాణ్యతలో పొరపాటు రాకుండా చూడవలసిన అవసరం ఉందని వినియోగదారులు కోరుతున్నారు.

# హరిహరాద్వైతం అయ్యప్ప తత్వం..

## నేటి నుంచి శ్రీ అయ్యప్ప దేవాలయ రజతోత్సవ వార్షికోత్సవం

## వారంరోజుల పాటు వేడుకలు.. భక్తుల కల్పతరువుగా...

## కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా... మెదక్ అయ్యప్ప స్వామి

## ఆలయం విరాజిల్లుతోంది.












**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 14:** భక్తి శ్రద్ధలకు ప్రతి రూపకంగా ఉన్న ఆలయం రజతోత్సవ వేడుకలకు సిద్ధమైంది.జిల్లా కేంద్రం మెదక్ పట్టణం లోని స్థానిక బ్రాహ్మణ వీధిలో ఉన్న ఆలయం... 2001 మే 27న అనంతసాగర్ సరస్వతీ క్షేత్ర నిర్మాత, సరస్వతీ తత్వ ప్రచారాకులు ప్రత్యక్ష పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన అత్యంత వైభవంగా జరిగింది. ఆలయం ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వార్షికోత్సవం, కుంభాబిషేకం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యా యి. ఈనెల 14 నుంచి 20 వరకు విశిష్ఠ కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు. సదానంద మఠాధిపతి బసవకళ్యాణ్,మదనానంద పీఠాధీశ్వరులు (రంగంపేట) శ్రీశ్రీశ్రీ మాధవా నంద సరస్వతీ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణ, అష్టకాల విద్యా మనోహర్ శర్మ నిర్వహణలో మహారుద్ర పారాయణం, యజుర్వేద పారాయణం, దేవతా కళ్యాణం, పుష్పార్చన, హవనం, మహా కుంభాభిషేకం, రథోత్సవం, మహాపడి పూజ, దీపోత్సవం కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**ఆలయ ప్రత్యేకతలు...**

మెదక్ అయ్యప్ప దేవాలయంలో పంచలోహ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఏకశిలా పదునెట్టంబడి (18 మెట్లు) కలదు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా గణపతి ఆలయంలో గణపతి పంచాయతనం (శివుడు,సూర్యుడు, అంబిక, విష్ణు) విగ్రహాలను ప్రతిష్టించారు. కార్తీక మాసంలో అయ్యప్ప మాల ధరించే భక్తులు ప్రమాణం చేసే మాల వేసుకోవాలి. మండల కాలం పాటు దీక్షను కొనసాగించాలి. ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా మొదటి కుంభాభిషేకం, 18వ వార్షికోత్సవం పురస్కరించుకొని రెండవ కుంభాభిషేకం వైభవంగా జరిగింది. రజతోత్సవ వార్షికోత్స వం సందర్భంగా మూడవ సారి కుంభా భిషేకం నిర్వహించనున్నారు. మెదక్ పరిసర ప్రాంతాల్లో భక్తుల చేత కుంభాభిషేకం కేవలం మెదక్ అయ్యప్ప ఆలయంలో మాత్రమే నిర్వహిస్తున్నారు.

**ఆలయంలో జరిగే నిత్యపూజలు..**

ప్రతి నెల ఆలయంలో సుబ్రహ్మణ్య ఉత్సవ మూర్తికి అభిషేకం, ఉత్తరా నక్షత్రం రోజు అయ్యప్ప ఉత్సవ మూర్తికి అభిషేకం, మలయాళ పాల్గున మాసంలో స్వామివారి జన్మదినం, మలయాళ చైత్ర మాసంలో విషు పూజ నిర్వహిస్తున్నారు. 14 నుంచి 20 వరకు కార్యక్రమాలు ఇలా.

**14-06-2026 ఆదివారం**

ఉ:05:00 సుప్రభాతము, మహాభిషేకము, అలంకరణ ఉ॥:07:00 కోటి రుద్ర పారాయణములో భాగముగా మహారుద్ర శ్రీసూక్త పారాయణములు, లక్ష పుష్పార్చన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి సదానంద మఠాధిపతి బసవకళ్యాణ్, మదనానంద పీఠాధీశ్వరు లు రంగంపేట వారి అనుగ్రహభాషణము, భోజన ప్రసాదములు. సా॥ 04:30 గణపతి స్తోత్రములు మొదలగు స్తోత్ర పారాయణములు జరుగును. రా॥ 07:30 చిన్నారులచే నృత్య ప్రదర్శన.

**15-06-2026, సోమవారం**

ఉ:05:00 సుప్రభాతము, నిత్య పూజాదికాలు, అలంకరణ, మంటపాసాదన ఉ 9:35 శ్రీ మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, గురుపూజ, పంచగవ్య ప్రాశనము, అఖండ దీపస్థాపన, ఆచార్యాది ఋత్విగ్వరణము, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్ర మండల, ప్రధాన కలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, ఔపాసనము, హవనము మరియు యజుర్వేద పారాయణము సా. 04:30 ఆవాహిత దేవతా హవనములు. శివానందలహరి పారాయణము సా.5:30 మహా లింగార్చన, ప్రదోష పూజ, అవధారయలు, తీర్థప్రసాద వినియోగము.రా 7:30 శ్రీమతి కొరిడే హరిణ పవన్ గారిచే సీతారాముల కళ్యాణము (కథ)

**16-06-2026, మంగళవారము**

ఉ.5:00: సుప్రభాతము, అభిషేకము, అలంకారము, ఆవాహితా దేవతా పూజ 8:30 సహస్ర మోదక హవనము, యజుర్వేద పారాయణము

ఉ 11:30 శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణము సా.04:30, రుద్ర హవనము, సౌందర్యలహరి పారాయణముఅ సాయంత్రం 05:30 ఆవాహిత దేవతా పూజ, అవధారయాలు, హారతి, తీర్థప్రసాద వినియోగము, రాత్రి శ్రీ నారసింహ గురుస్థానము భువనేశ్వరి చక్ర భజన, చుంచనకోట.

**17-06-2026, బుధవారము**

ఉ 5:00 సుప్రభాతము, అభిషేకము, అలంకారము, ఆవాహిత దేవతా పూజలు ఉ.8:30 ప్రధాన దేవత మంత్ర హవనము లు, యజుర్వేద పారాయణము 11:30 సిద్ది బుద్ది సమేత గణపతి కళ్యాణము సా.4:30 పంచసూక్త హవనములు, విష్ణు సహస్రనామ పారాయణముల సా.4:30 ప్రదోషపూజ, అవధారయలు, హారతి, మంత్ర పుష్పము, ప్రసాద వితరణ రా.7:30 అష్టావధానము బ్ర శ్రీ అష్టకాల విద్యాచరణ్ శర్మ గారిచే

**18-06-2026, గురువారము**

ఉ. 5:00 సుప్రభాతము, అభిషేకము, అలంకార దర్శనము 8:30 ఆవాహిత దేవతా పూజలు, శాంతి హవనము, శేష హవనములు, జయాదులు, బలిహరణము, మహా పూర్ణాహుతి, మహదాశీర్వచనము, అన్నప్రసాద వితరణ సా.4:30 లలిత సహస్ర నామ స్తోత్రము, కనకధారా స్తోత్రము, దక్షిణామూర్తి స్తోత్ర పారాయణములు సా॥ 06:30 హరికథ : బ్ర॥శ్రీ॥ ముప్పవరపు సింహాచల శాస్త్రి గారిచే

**19-06-2026, శుక్రవారము**

ఉ. 5:00 సుప్రభాతము ఉ॥ 07:00 అష్టోత్తర శత కలశ స్థాపన పూజ (108 కలశాలు) 8:00 శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారిచే మూల విరాట్ మూర్తికి ఫల పంచామృత మహాభిషేకము బ్ర॥ శ్రీ॥ అష్టకాల విద్యామనోహర్ శర్మ గారిచే గోపుర శిఖరములకు అభిషేకము తదుపరి సమస్త భక్తులచే అభిషేకము సూచన: ధోవతి కట్టుకొని గోచీ పెట్టుకున్న వారికే అభిషేకము చేయు అవకాశం కలదు. (రెడీమేడ్ కుట్టిన ధోతులు కట్టుకొనరాదు సా.4:00 రథోత్సవము పట్టణ పురవీధులలో

**20-06-2026, శనివారము**

ఉ.5:00 మహాభిషేకము, అలంకార దర్శనము , 10:00 గురుస్వామి టి.పి. హరిదాసు గారిచే ప్రప్రథముగా మహాపడి పూజ, అయ్యప్ప భక్త సేవా సమాజము వారిచే భజన జరుగును. సాయంత్రము దీపోత్సవము.